# పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉన్నతంగా రాణించాలి

- మధ్యాహ్న భోజనంపై సమగ్ర పరిశీలన
- వంట, ఉడికింపు విధానాలపై ఆదేశాలు
- పప్పులు, ఉల్లిగడ్డలు సహా ఇతర సరుకుల నాణ్యత తనిఖీ
- పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షల సన్నద్ధతపై ఆరా
- సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ (బాలికల) పాఠశాల పరిశీలన
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగాం మార్చి27( సమయం న్యూస్):** పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి, చదువులో ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాక్షించారు. శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం పరిధిలో గల సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ (బాలికల) పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్ (వంటశాల)ను, భోజనశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై కలెక్టర్ సమగ్ర తనిఖీ నిర్వహించారు. వంట చేసే విధానం, ఆహారం ఉడికించే విధానం, ఉపయోగిస్తున్న బియ్యాన్ని, పప్పులు, ఉల్లిగడ్డలు, తదితర సరుకుల నాణ్యతను పర్యవేక్షించారు. వంటశాలలో పరిశుభ్రత (జశ్రీఝఅశ్రీఱ-అవం)పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అన్ని పాత్రలు, వంట గది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆహారం తయారీలో కూడా నాణ్యతాప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు. ఆహారం రుచిగా, శుభ్రంగా, సమయానికి అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అత్యంత జాగ్రత్తగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు (అటెండెన్స్) వివరాలను పరిశీలించారు. ఈ మేరకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన కుకింగ్ సిబ్బంది పనితీరును కూడా పరిశీలించి, పలు సూచనలు చేశారు. అదే విధంగా పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. రేపటి పరీక్షల నేపథ్యంలో వారు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకుంటూ, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై, మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని, పునశ్చరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ తనిఖీలో ప్రిన్సిపల్ స్వరూప, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

- యాంకిలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు
- భక్తులకు తీర్థ ప్రసాదాలు,భోజనాలు ఏర్పాటు.



**దౌల్తాబాద్ మండలం, మార్చి 27(సమయం న్యూస్ ):** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలపరిధిలో యాంకి గ్రామపంచాయతీలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు . శివాజీ కూడాలి నుంచి సీతారాముల మూల విరాట్ విగ్రహాల ఊరేగింపు గ్రామంలోని పలు పురవీధుల్లో శోభాయామానంగా కొనసాగింది. ఊరేగింపు లొ చేసిన బాజ భజంత్రీలు, కీర్తనల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సీతారాములను కీర్తిస్తూ కీర్తనలు ఆలాపించారు. మరో వైపు దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం ముగిసిన భక్తులకు అన్నదానము నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు..

# సీతారాముల కళ్యాణంతో చేవెళ్ల నియోజకవర్గం పులకించింది.





**చేవెళ్ల మార్చి 27 (సమయం న్యూస్) ::** చేవెళ్ల పట్టణంలో సీతారాముల కళ్యాణ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు ,భక్తులు, పాల్గొన్నారు.

: షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామంలో సీతారాముల కళ్యాణంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి , రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీజ్యోతి భీమ్ భరత్ లి పాల్గొన్నారు. శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణాన్ని వీక్షించి,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న షాబాద్ సర్పంచ్ అశోక్ , ఏ బ్లాక్ లేబర్ సెల్ అధ్యక్షులు ముక్కు రవి కుమార్ ,తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.: షాబాద్ మండల్ తాళ్లపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్, ఉపసర్పంచ్ అక్కమోల ఆంజనేయులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ ,ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణితశాస్త్ర పరీక్ష రాసేటపుడు గుర్తుంచుకోవలిసిన ముఖ్యమైన అంశాలు

- ఇల్లూరి క్రాంతి కుమార్ గణిత నిపుణులు కొడంగల్



**కొడంగల్ మున్సిపల్, మార్చి 27(సమయం న్యూస్) :** పరీక్షను సులభంగా చేయగలను అనే ఆత్మవిశ్వాసం తో పరీక్ష కేంద్రంలోకి వెళ్ళండి

పేపర్ తీసుకోగానే ఇన్విజిలేటర్ గారు ఇచ్చే సూచనలను పాటించి జాగ్రత్తగా ప్రాథమిక అంశాలు పూర్తిచేసుకోండి

పూర్తి పేపర్ ను క్షుణ్ణంగా రెండు సార్లు చదవండి, రెండవ సారి చదివినపుడు పేపర్ పై అవగాహన వస్తుంది.

సులభ సమస్యలను మొదటగా సాధించి కష్టమైన సమస్యలను తరువాత సాధించండి. సరైన సెక్షన్ , ప్రశ్న సంఖ్య వేయండి.

ప్రతి సమస్యను సాధించే ముందు దత్తాంశం (సమస్యలో ఇవ్వబడినది, సాధించవలసింది) రాయండి.

సమస్యకు తగిన పటం ఉంటే పెన్సిల్ తో గీయండి , సూత్రం రాసి తగిన పద్దతిలో సమస్యను సాధించండి.

సమస్యను సాధించే క్రమంలో తప్పు జరిగితే చిన్నగా ఆ తప్పుపై గీత గీయండి, మీరు సాధారణంగా చేసే కొట్టివేతలు చేయకండి.

సమస్య సాధనలో వాడిన సూత్రమును,చివరగా వచ్చిన ఆన్సర్ ను బాక్స్ లో ఉంచండి.

రాని సమస్యలను కూడా చివరగా తప్పకుండా ఎంతో కొంత ప్రయత్నం తో చేయండి. వదిలేసే కన్నా ప్రయత్నించి కనీస మార్కులయినా పొందవచ్చు.

అదనపు సమస్యలకు సమాధానములు చివరగా రాయండి (ఒకవేళ సమయం ఉంటే )

గ్రాఫ్ పేపర్ పై ప్రశ్న సంఖ్య ను వేయండి, గ్రాఫ్ ను మీకిచ్చే సమాధాన పత్రాలు (బుక్ లెట్ ) తర్వాత (ఆబ్జెక్టివ్ పేపర్ కంటే ముందుగా) కట్టండి.

గ్రాఫ్ కు సంబంధించిన సమస్యకు సమాధానం తెలియకుంటే కనీసం గ్రాఫ్ పై ళ-అక్షం,-అక్షం గీసి స్కేల్ రాసి విలువలను గుర్తిస్తే కనీస మార్కులయినా పొందవచ్చు.

ఆబ్జెక్టివ్ ప్రశ్నలకు సమాధానాలు గుర్తించే క్రమంలో కొట్టివేతలు, దిద్దడం చేయకండి. జాగ్రత్తగా సమాధానాలు గుర్తించండి.

ఆబ్జెక్టివ్ సమాధానాలు చేసే క్రమంలో తప్పు జరిగితే దానిని వృత్తంలో చుట్టి పక్కన సరైన సమాధానం రాయండి ఇలా ఒకటి,రెండు మాత్రమే. ళిఇది కూడా పేపర్ దిద్దే ఉపాధ్యాయుని పై ఆధారపడి ఉంటుంది రి కావున వీలైనంత వరకు ఒకేసారి సమాధానం రాయండి.

పరీక్ష సమయం ముగిసేకన్నా 10 నిమిషాల ముందే ఒకసారి పూర్తిగా పేపర్స్ చెక్ చేసుకొని సరైన క్రమంలో కట్టండి.

OMR షీట్, సమాధాన పత్రాల క్రమం కు సంబంధించి తదితర ప్రాథమిక, చివర చేసే అంశాలపై అనుమానాలను ఇన్విజిలేటర్ ని అడిగి నివృత్తి చేసుకోండి

# కొత్తపల్లి, మద్దూర్ మాండలాల్లో శ్రీ సీతారామ కల్యాణమహోత్సవం

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి





**మద్దూరు, కొత్తపల్లి, మండలం,మార్చి27(సమయం న్యూస్) :** శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా శుక్రవారం కొత్తపల్లి మండలం లోని భూనిడ్ గ్రామం లో మరియు మద్దూర్ మండల కేంద్రంలో అలాగే చింతల్ దిన్నె గ్రామంలో రాములవారి కళ్యాణం లో ప్రత్యేక పూజ కార్యక్రమలు చేసి దర్శించుకున్న కోడంగల్ నియోజకవర్గం ప్రజలు మరియుసుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు,ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటిస్తేనే ప్రయాణికుల భద్రత

- నారాయణపేట రూరల్ ఇంచార్జి ఎస్సై గాయత్రి




**నారాయణపేట, మార్చి,27(సమయం న్యూస్) :** "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లంపల్లి స్టేజ్ వద్ద ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ప్రయాణికుల పరిమితులు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు విధించే జరిమానాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై గాయత్రి మాట్లాడుతూ... రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడమేనని తెలిపారు. ఆటో డ్రైవర్లు నిర్ణీత ప్రయాణికుల పరిమితిని మించకుండా తీసుకెళ్లాలని, అధిక లోడుతో ప్రయాణించడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని హెచ్చరించారు. అలాగే డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని, మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుని జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచికలను గౌరవిస్తూ వాహనం నడపాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు ఆటో డ్రైవర్లు బాధ్యత వహించాలని, వారి జాగ్రత్తతోనే అనేక ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. "ూతీతీఱఙవ ూశ్రీఱఙవ" కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి రహదారి భద్రతపై అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం జూంటిపల్లి శ్రీ సీతారామ స్వాములవారిని దర్శించుకున్న

- మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసుధన్ యాదవ్ దంపతులు




**కొడంగల్: మార్చి,27(సమయం న్యూస్) :** తాండూరు నియోజకవర్గం యాలాల మండలంలోని జుంటిపల్లి శ్రీ సీతా రామ స్వామి దేవాలయం లో శుక్రవారం కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ దంపతులు శ్రీరామనవమి సందర్భంగా దేవాలయానికి వెళ్లి,శ్రీ సీతారామ స్వాముల వారిని దర్శించుకొని, హారతి ఇచ్చి టెంకాయ కొట్టి ప్రత్యేకమైన పూజలు చేసి కోడంగల్ నియోజకవర్గం ప్రజలు మరియు కొడంగల్ మున్సిపల్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న కోస్గి మున్సిపల్ చైర్మన్ దంపతులు..



**కోస్గి మున్సిపల్, మార్చి,27(సమయం న్యూస్) :** శ్రీరామ నవమి వేడుకలలో కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్,శ్రీలత దంపతులు పాల్గొన్నారు. శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా పట్టణంలోని రామాలయం చౌరస్తాలో ని సీత రామ ఆలయం ముందు సీతమ్మ, రాముల వారికి నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వార్లకు కల్యాణం నిర్వహించారు. పూజారులు జయతీర్థ చారి, కృష్ణమూర్తి లు వేడుకలలో పాల్గొని కల్యాణ ఉత్సవాలను జరిపించారు .చైర్మన్ నరేందర్ దంపతులు సీతారాముల విగ్రహాలను కల్యాణ మండపాలోకి తీసుకువచ్చి కల్యాణ ఘట్టాన్ని కొనసాగించారు. పట్టణంలోని మహిళలు,వివిధ పార్టీల నాయకులు పెద్దఎత్తున రామలయనికి చేరుకొని కల్యాణ ఉత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి లు సీతారాముల కల్యాణం ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అనేక గ్రామాలలో సీతమ్మ,రాముల వారి కల్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

